


**లింగాపూర్‌లో మిన్నంటిన 'నరసింహుడి' నామస్మరణ**








## ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారానికి

# ప్రాధాన్యత నివ్వాలి

### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి, ఫిబ్రవరి 02 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు సూచించారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు లతో కలిసి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులు భూ సమస్యలు, ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు,తదితర అంశాలతో పాటు పంచాయతీరాజ్ఇంజనిరింగ్, విద్యుత్, వ్యవసాయ, విద్య, వైద్య ఆరోగ్య, ఎక్సైజ్, డి డబ్ల్యు ఓ, డి సి ఎస్ ఓ, పశు సంవర్ధక, శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్ కు అందజేశారు. ఆయా వినతులను పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు.ప్రజావాణి లో 16 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి ఆర్జి దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాల సూచించారు. ఈ కార్యక్రమంలో అదన కలెక్టర్లు మాధురి, పాండు,వివిధ శాఖల జి అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారు కలెక్టరేట్ ఏ ఓ, ప్రజలు, పాల్గొన్నారు .




## ప్రజావాణికి 2 దరఖాస్తులు

**అల్లాదుర్గం ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం.. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 2దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి తెలిపారు. సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజల వినియోగించుకోవాలని కోరారు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్లో విలీనం చేసేలా ప్రభుత్వానికి నివేదిక పంపాలని , ముప్పారం గ్రామంలో పంచాయతీ భవనానికి దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు

### మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### జాతర ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్



## పదిలో మార్కులు కొట్టు .. శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ "చదువుకో బహుమతి పట్టు ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి

నారాయణఖేడ్ ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి) శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి "చదువుకో తెలంగాణ -- బాగా చదవండి" మిషన్ 10వ తరగతి పోస్టర్‌ను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్వగృహంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో మొత్తం 2.2 కోట్ల రూపాయల నగదు బహుమతి ప్రకటించరన్నారు. శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో చదువుకో తెలంగాణ -బాగా చదవండి - మిషన్ 10వ తరగతి' పేరుతో ప్రతిభా పురస్కారాల కార్యక్రమం ప్రారంభించ బడిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు మొత్తం 2.2 కోట్ల రూపాయల విలువైన నగదు బహుమతులు ప్రకటించారు. రాష్ట్ర స్థాయి, జిల్లా, నియోజకవర్గ, మండల్ టాపర్లకు వివిధ స్థాయిల్లో బహుమతులు అందజేయ బడతాయని, ఈ పోస్టర్‌ను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్వగృహంలో ఘనంగా ఆవిష్కరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని బాగా చదివి బహుమతులు సాధించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడమైందన్నారు. ఈ కార్యక్రమంలో తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ముంతాజ్ సెట్ మాజీ ఎంపీటీసీ, శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ స్టాఫ్(బృందం) తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## లింగాపూర్‌లో మిన్నంటిన 'నరసింహుడి' నామస్మరణ

### ఘనంగా గండభేరుండ లక్ష్మీనరసింహస్వామి జాతర భక్తిశ్రద్ధలతో అగ్గిగుండాలు, బండ్ల ఊరేగింపు..

నర్సాపూర్, జనవరి 02 (ప్రజాజ్యోతి)మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో స్వయంభువుగా వెలిసిన అతి పురాతన గండభేరుండ లక్ష్మీనరసింహస్వామి జాతర మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఏటా నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా ఈసారి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన పల్లకీ సేవ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మంగళవాయిద్యాలు, భజనల నడుమ స్వామివారి ఊరేగింపు వైభవంగా సాగింది. జాతరలో ప్రధాన ఘట్టమైన అగ్గిగుండాల ప్రవేశం, బండ్ల ఊరేగింపు కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లింగాపూర్ తో పాటు అచ్చంపేట, నారాయణపూర్, గొల్లపల్లి, బ్రాహ్మణపల్లి తదితర గ్రామాల నుండి భక్తులు ఎడ్ల బండ్లతో తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ సర్పంచ్ రాజకాల శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, నోముల హనుమంతు గుప్తా తదితరులు జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు.



# ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వాలి

## సంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్ : 81253 52721**

సంగారెడ్డి, ఫిబ్రవరి 2 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులను స్వీకరించేందుకు సంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు.మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, సందేహాల నివృత్తి కోసం హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్81253 52721 కు కాల్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.ఈ హెల్ప్ డెస్క్ మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రభుత్వ సెలవు రోజులతో సహా 24 గంటలు, మూడు షిఫ్టులలో సిబ్బంది విధులు నిర్వహిస్తూ నిరంతరంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. హెల్ప్ డెస్క్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేసి పరిశీలించి, ఎన్నికల నిబంధనలు మరియు మార్గదర్శకాల మేరకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు.

## షెడ్యూల్డ్ కులములకు (ఎస్.సి) చెందిన అభ్యర్థులు విదేశాలలో విద్యా అభ్యసించుటకు దరఖాస్తుల ఆహ్వానం

### షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ సంగారెడ్డి జిల్లా ఉప సంచాలకులు టి. అఖిలేష్ రెడ్డి

సంగారెడ్డి , ఫిబ్రవరి 2 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- జిల్లాలోని షెడ్యూల్డ్ కులములకు (ఎస్.సి) చెందిన అభ్యర్థులకు తెలియజేయునది ఏమనగా! 2026 సంవత్సరమునకు విదేశాలలో విద్యా అభ్యసించుటకు గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా దరఖాస్తు 01.02.2026 నుండి 31.03.2026 వరకు. కావున జిల్లాలోని అర్హులైన షెడ్యూల్డ్ కులములకు (ఎస్.సి) విద్యార్థిని/ విద్యార్థులు ఆన్ లైన్ ?? 5 http://telangana epass.cgg.gov.in 6 టి. అఖిలేష్ రెడ్డి, ఉప సంచాలకులు గారు షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ సంగారెడ్డి జిల్లా ప్రకటనలో తెలిపారు.

## 14వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా.

### ఆశీర్వదించి గెలిపించండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాయపాటి స్వరూప రమేష్..

**సదాశివపేట ఫిబ్రవరి 2 ప్రజాజ్యోతి:** వార్డు అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని జరగనున్న ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి నన్ను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాయపాటి స్వరూప రమేష్ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం కోసం మహిళలకు ఉచిత బస్సు. 500 కే వంట గ్యాస్. 200 యూనిట్ల ఉచిత కరెంటు. రైతు రుణమాఫీ. రేషన్ సన్న బియ్యం. వంటి సంక్షేమ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు ఈ ప్రచార కార్యక్రమంలో ఎన్నికల ఇన్చార్జ్ బలరాం శ్రీనివాస్ మధు గౌడ్. సంగమేశ్వర్ రెడ్డి. ఏం యాదగిరి. నరేందర్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్. జగదీశ్వర్. కాళిదాస్. రవి తదితరులు

## ఘనంగా మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు

కొడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి2మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు సోమవారం జాతర ఉత్సవాల్లో భాగంగా ఒగ్గు పూజారులు ఒగ్గు శేఖర్ బృందం ఆధ్వర్యంలో మల్లన్న స్వామి కళ్యాణం , అగ్నిగుండాలు ,ఉక్కు గొలుసు తెంపుట ,బోనాలు ఒగ్గు కథ కన్నుల పండుగగా నిర్వహించారు .జాతర ఉత్సవాలకు పరిసర గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద గ్రామానికి చెందిన గొల్ల పాపయ్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జాతర ఉత్సవాలకు సర్పంచ్ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొల్ల కురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గొల్లశేకులు సంఘం సభ్యులతో కలిసి కృష్ణ గౌడ్ ని శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున స్వామి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గొల్ల కుర్మ యాదవ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## 19 వ వార్డుఅభివృద్ధి కి కృషి చేస్తా నన్ను ఆశీర్వదించి గెలిపించండి.

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్లూరి రోజా నాగరాజు గౌడ్.**



సదాశివపేట ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి: 19 వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని జరిగేఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ఐదు సంవత్సరాలు ఒక సేవకురాలుగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్లూరి రోజా నాగరాజు గౌడ్ సోమ వారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వార్డు అభివృద్ధి కోసం పెద్దలు జగ్గారెడ్డి. టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహాయ సహకారాలతో వార్డులో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి సుందరంగా తీరుస్తామన్నారు. ప్రజలు దీవించి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ప్రజలు మరోసారి అవకాశం కల్పించి గెలిపిస్తే వార్డు ను అభివృద్ధి చేస్తా.

## 20వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆకుల మంజుల శివకుమార్.



**సదాశివపేట ఫిబ్రవరి 2 ప్రజాజ్యోతి:** జరగనున్న ఎన్నికల్లో 20వ వార్డు ప్రజలు మరోసారి అవకాశం కల్పించి గెలిపిస్తే వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తానని టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఆకుల మంజుల అశోక్ కుమార్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి. పేద ప్రజల సంక్షేమం టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ కే సాధ్యమని. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజలు గమనించి అభివృద్ధికి తోడ్పడే కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు..

## నన్నుఆశీర్వదించిగెలిపించండి అభివృద్ధి బిజెపి పార్టీకే సాధ్యం.

**11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఓదెల రాజేశ్వరి మాణిక్రావ్.**



**సదాశివపేట ఫిబ్రవరి 2 ప్రజాజ్యోతి:** నన్ను ఆశీర్వదించి గెలిపించాలని 11వ వార్డు బిజెపికౌన్సిలర్ అభ్యర్థి ఓదెల రాజేశ్వరిమాణిక్ రావు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఉచిత హామీలే తప్ప చేసిందేమీ లేదన్నారు. బిఆర్ఎస్. కాంగ్రెస్ దొందు దొందేనని ఆ పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు. అభివృద్ధి బిజెపి పార్టీతోనేనని. వార్డు అభివృద్ధి కోసం మెదక్ ఎంపీ రఘునందన్ రావు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి వార్ల సహాయ సహకారాలతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని జరగనున్న ఎన్నికల్లో బిజెపి పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ప్రజలు దీవించి నన్ను గెలిపిస్తే వార్డును అభివృద్ధి చేస్తా...

## కారు గుర్తు అభ్యర్థి చీర మానస..

సదాశివపేట ఫిబ్రవరి 2 ప్రజాజ్యోతి: జరగనున్న ఎన్నికల్లో 12వ వార్డు ప్రజలు నన్ను దీవించి గెలిపిస్తే అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని కారు గుర్తు అభ్యర్థి చీల మానస సోమవారం ఇంటింటి ప్రచారంలో అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమూల్ చేయడంలో పూర్తిగా విఫలమైందని. గతంలో కేసీఆర్ ప్రభుత్వం 200 పెన్షన్ను 2000. వికలాంగులకు 3000. 24 గంటల కరెంటు. రైతుబంధు రైతు బీమా. ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళలకు డెలివరీ. మగపుడితే 12 ఆడపిల్ల పుడితే 14 వేళ్ళతోపాటు కెసిఆర్ కిట్టు. పేదింటి ఆడపడుచు పెళ్లికి కళ్యాణ లక్ష్మి పథకం. డ్వాక్రా గ్రూపు మహిళలకు పావుల వడ్డీ రుణాలు. వంటి అనేక సంక్షేమాలను



అందించిన ఘనత కెసిఆర్ దే అన్నారు. మాటల గారడీ కాంగ్రెస్ ప్రభుత్వానికి నమ్మి మోసపోవద్దని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పెద్దలు చీల మల్లన్న. తదితర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఐదవ వార్డులో ముమ్మరంగా కాంగ్రెస్ ప్రచారం,,,,,

## అభ్యర్థి పుష్ప రమేష్ రెడ్డి ఇంటింటి ప్రచారం,,,,,



ప్రజా జ్యోతి రామయంపేట్ ఫిబ్రవరి 2,,, రామాయంపేట మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పుష్ప రమేష్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటే అభివృద్ధికి బాట వేసినట్లు అవుతుందన్నారు రామాయంపేటపై మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు తో పాటు మైనంపల్లి హనుమంతరావు కూడా ప్రత్యేక దృష్టి పెట్టడమే కాకుండా మున్సిపాలిటీ గెలుపుతో రోడ్లు మరియు విద్యుత్ లైట్లు మంచినీటి సరఫరా పేదలకు ఇచ్చే ఇంద్రమ్మ ఇండ్లకు నిర్మాణ ఖర్చు 50000 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈ ఖమ్మం మంచి కనిపిస్తది ఖమ్మంపాటి విప్లవ్ చిలుక ఎల్లయ్య గణేష్రవి కాంగ్రెస్ యువజన నాయకులు పుట్టి అఖిల్ శీలం సాకేత్ రెడ్డి సంజీవరెడ్డి శంకరయ్యమహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అభివృద్ధి సంక్షేమాలు కాంగ్రెస్ పార్టీ తోనే.

## 12 వ వార్డు ప్రజలే నా బలం. నా బలగం.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిమామిడి మమత రాజు...




సదాశివపేట ఫిబ్రవరి 2 ప్రజాజ్యోతి: అభివృద్ధి. పేదల సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పుల్మామిడి మమత రాజు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలే నా బలం. నా బలగమని వారికి ఎల్లవేళలా అండగా ఉండి తమ వంతు నిస్వార్థ సేవలు అందిస్తామన్నారు వాడు అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ పెద్దలు జగ్గారెడ్డి. టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తామన్నారు జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తు అభ్యర్థి పులిమామిడి మమతా రాజును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ప్రజలు ఆశీర్వదించి నన్ను గెలిపిస్తే 22 వవార్డుఅభివృద్ధికి తోడ్పడుతా కారు గుర్తు వడ్ల మహేశ్వరి వీరేశం .



సదాశివపేట ఫిబ్రవరి 2 ప్రజాజ్యోతి: పట్టణంలోని 22 వవార్డ్ ప్రజలు జరగనున్న ఎన్నికలలో నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే వాడు అభివృద్ధి తో పాటు ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉండి తన వంతు నిస్వార్థ సేవలు అందిస్తామని కారు గుర్తు అభ్యర్థి వడ్ల మహేశ్వరి వీరేశం ఇంటింటి ప్రచారంలో అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పేదల సంక్షేమ లుటిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ తోనే సాధ్యం అన్నారు. ముందు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని. ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన కాంగ్రెస్. బాకీ కార్డులను ప్రజలకు తెలియజేస్తూ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు. కార్యకర్తలు పాల్గొన్నారు

## అభివృద్ధి. పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీకే సాధ్యం...

**13వ వార్డు ఇంటింటిప్రచారంలో చేతిగుర్తు అభ్యర్థి పిల్లోడి భవాని విశ్వనాథ్...**

సదాశివ పేట ఫిబ్రవరి 2 ప్రజాజ్యోతి: పేద ప్రజల సంక్షేమం. పట్టణ అభివృద్ధి ప్రభుత్వా కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సోమవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిల్లోడి భవాని విశ్వనాథ్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి. బిఆర్ఎస్ పార్టీల మాటల గారడితో మోసం చేస్తున్నారు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారని వారి మాటలు నమ్మొద్దు అన్నారు. జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మామిడి రాజు. బొంతపల్లి శ్రీనివాస్. నాగరాజు. హనుమంతు. బంటు రవి. అనిల్. రామ్ కుమార్ .లక్ష్మణ్ కుమార్. తదితరులు





## పట్టణాల అభివృద్ధి. పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీకే సాధ్యం.

### 20వ వార్డు ఇంటింటి ప్రచారంలో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి...

సదాశివపేట ఫిబ్రవరి 2 ప్రజాజ్యోతి: పట్టణాల అభివృద్ధి పేదల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ కాంగ్రెస్ పార్టీకి సాధ్యమని జరగనున్నఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి మునిపల్లిఅంజమ్మ సత్యనారాయణ ను భారీ మెజార్టీతో గెలిపించాలని సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి 20వ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు పాల్గొన్నారు. ప్రజలతో మాట్లాడుతూ 10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అందజేయడం జరుగుతుంది. టిఆర్ఎస్. బిజెపి పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఎన్నికల్లో చేతి గుర్తు కు ఓటు వేసి అభ్యర్థి మునిపల్లి అంజమ్మ సత్యనారాయణను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు సిద్ధన్న. వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్. సర్పంచ్ బాబు తదితర కాంగ్రెస్ నాయకులు మహిళలు పాల్గొన్నారు

## కార్పొరేట్ ప్రయోజనాల కొరకు లేబర్ కోడ్స్

### లేబర్ కోడ్స్ కార్మికుల ఉరి తాళ్లు

### డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె. సీఐటీయూ నేత ఎర్రోళ్ల రవి



**కొండాపూర్** ప్రజా జ్యోతి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 4 లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులను అణిచివేస్తూ, కార్పొరేట్ ప్రయోజనాలకు అనుకూలంగా ఉన్నాయని సీఐటీయూ కార్మిక నాయకుడు ఎర్రోళ్ల రవి విమర్శించారు.

ఈ కొత్త కార్మిక చట్టాల వల్ల పని గంటలు పెరగడం, కనీస వేతనానికి హామీ లేకపోవడం, స్త్రీ కార్మికులకు తక్కువ వేతనాలు, అలాగే సమ్మె చేసే హక్కును పరిమితం చేయడం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. వారానికి 72 గంటల పని విధానం, యూనియన్ల నిర్వీర్యం వంటి నిబంధనలు కార్మిక వ్యతిరేకమని ఆందోళన వ్యక్తం చేశారు.కార్మికుల హక్కులు పూర్తిగా కాలరాయబడుతున్నాయని, ఈ పరిస్థితికి నిరసనగా 4 లేబర్ కోడ్స్‌ను వెంటనే ఉపసంహరించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే ఈ డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులందరికీ పిలుపునిచ్చారు.

## పదో తరగతి విద్యార్థుల ప్రతిభకు శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ "చదువుకో తెలంగాణ -- బాగా చదవండి" బహుమతి పట్టు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి

**నారాయణఖేడ్ ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి )** పదో తరగతి విద్యార్థుల ప్రతిభకు శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ "చదువుకో తెలంగాణ -- బాగా చదవండి" బహుమతి పట్టు అనే కార్యక్రమం బాగుందని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి సోమవారం పేర్కొన్నారు.

శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో చదువుకో తెలంగాణ -- బాగా చదవండి -- మిషన్ 10వ తరగతి' పేరుతో ప్రతిభా పురస్కారాల కార్యక్రమం బాగున్నాయన్నారు.,ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు మొత్తం 2.2 కోట్ల రూపాయల విలువైన నగదు బహుమతులు ప్రకటనతో పదవ తరగతి విద్యార్థులు పోటీపడి చదువుతారన్నారు. రాష్ట్ర స్థాయి, జిల్లా, నియోజకవర్గ, మండల్ టాపర్లకు వివిధ



స్థాయిల్లో బహుమతులు అందజేయబడతాయని,ఈ పోస్టర్‌ను లి నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి , జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని బాగా చదివి బహుమతులు సాధించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడమైందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నజీబ్ మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఉబేద్,నాయకులు మహేందర్, దస్తగిరి, సర్దార్,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నారాయణఖేడ్ బ్రాంచ్ సంస్థ అసిస్టెంట్ మేనేజర్ అశోక్ యూనిట్ మేనేజర్స్ పూర్ణచందర్, బాలాజీ, మల్లేష్, సిద్ధప్ప, డివోలు ప్రకాష్, శంకర్, భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ మందిర నిర్మాణానికి రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలి

**మహమ్మద్ ఇమ్రాన్**

జహీరాబాద్, ఫిబ్రవరి 02( ప్రజా జ్యోతి న్యూస్ )నియోజకవర్గంలోని గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న హనుమాన్ టెంపుల్ నిర్మాణం అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండటంపై బీసీ మైనారిటీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీనగర్ ప్రజల చిరకాల కోరిక అయిన హనుమాన్ టెంపుల్ నిర్మాణం ఇప్పటి వరకు పూర్తి కాకపోవడం దురదృష్ట కరమన్నారు. రాబోయే మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో గెలుపొందే కౌన్సిలర్ తప్పకుండా ఈ టెంపుల్ నిర్మాణ బాధ్యతను స్వీకరించి వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఆలయ నిర్మాణం పూర్తయితే గాంధీనగర్ ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక అవసరాలు తీరడమే కాకుండా ప్రాంతంలో ఐక్యత, శాంతి మరింత బలపడుతుందని తెలిపారు. ఇప్పటి వరకు వచ్చిన ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని పట్టించుకోకపోవడం వల్లే టెంపుల్ నిర్మాణం పెండింగ్‌లో ఉందని విమర్శించారు. కనీసం ఈ ఎన్నికల తర్వాత అయినా గెలిచే



కౌన్సిలర్ ప్రజల ఆకాంక్షలను గౌరవించి హనుమాన్ టెంపుల్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని మహమ్మద్ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. గాంధీనగర్ అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులు బాధ్యతతో పని చేయాలని, ఆలయ నిర్మాణం విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ సహక రించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి నందు స్వామి, ప్యార్ల చందు, ప్రదీప్, రాజు, రామ్ చందర్, కిరాణా, మధు శేఖర్, విజయ్, శ్రీనివాస్, కాలనీ యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారత రాష్ట్ర సమితి పార్టీలోకి లోకి భారీగా చేరికలు

### మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి

కల్హేర్. 2 .ఫిబ్రవరి. నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికలవేళ నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని 7వ వార్డు శాస్త్రి నగర్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్ రామ్ మరియు అతని అనుచరులు సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీని వీడి ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలోచేరిన వారికి మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.7వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయ బుజ్జి తనకు



ఎటువంటి పదవి లేకున్న అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారని, మున్సిపాలిటీలోని కొన్ని వార్డులలో సొంత డబ్బులతో బెంచీలు ఏర్పాటు చేయడం, లక్షల రూపాయలు వెచ్చించి హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశారు అన్నారు.అలాంటి సేవా దృక్పథం కలిగిన యువకుడిని కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డును బంజారా హిల్స్ లాగ మారుస్తాడు అన్నారు. విజయ్ ని మనందరం భారీ మెజారిటీతో గెలిపించాలి అన్నారు.పార్టీలో చేరిన వారిలో రాజ్ కుమార్, సాయిలు, అంజయ్య, నర్సింలు, శ్రీనివాస్, ప్రవీణ్,దత్తు, రాము, కృష్ణ,విటల్ వారి అనుచరులు ఉన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్,మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర చారి,మాజీ కౌన్సిలర్ అభిషేక్ షెట్కార్,వంశీరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్, అంజయ్య, ఉన్నారు.

# బడ్జెట్లో అంకెలు పెరిగితే దళితులకు ఒరిగేదేముంది?

## సబ్ ప్లాన్ కేటాయింపులు ఫుల్..ఖర్చులు నిల్

## కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి



నారాయణఖేడ్ పిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 9వసారి ప్రవేశపెట్టిన 2026- 27సం. 53 47,315 కోట్లబడ్జెట్ ప్రవేశ పెట్టింది. దేశంలో 20 శాతం ఉన్న దళితులకు సబ్ ప్లాన్ కింద 1,96,400 కోట్ల రూపాయల కేటాయించింది. కేటాయింపులు పెంచడం ద్వారా దళితులకు ఒరిగేదేముందని వాటి ని ఖర్చు చేయడంలో జరుగుతున్న నిర్లక్ష్యం వల్ల దళితులకు మరింత అన్యాయం జరుగుతుందని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు విమర్శించారు. 102 శాఖల ద్వారా కేటాయింపులు చేసిందని,ప్రధానంగా 2025 26 బడ్జెట్ను పోలిస్తే చూస్తే బడ్జెట్ 13,611 కోట్లు కాగా, సబ్ ప్లాన్ కింద 1,68,478 కోట్లు, అంబరిల్లా బడ్జెట్ 9540 కోట్లు కేటాయించారని చెప్పారు సుమారు 2 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి నప్పటికీ అవి ఒకచోట పెట్టి ఫూల్ చేసి నోడల్ ఆఫీసర్ కేటాయించి ఖర్చు చేయకపోవడం వల్ల దళితుల ప్రత్యక్ష ప్రయోజనాల కోసం ఖర్చు చేయడం లేదని విమర్శించారు. వివిధ శాఖల ద్వారా ఖర్చుపెట్టినప్పటికీ ప్రత్యేకంగా దళితులకు ఖర్చు చేయకపోవడంతో వారి సంక్షేమం కుంటుపడుతుందన్నారు. దళితులలో 70శాతం కనీస మౌలిక సౌకర్యాలకు నోచుకోవడం లేదని పేర్కొన్నారు. 60 శాతం మంది దళితులు సరైన దుస్తులు పౌష్టికాహారం కు నోచుకోవడం లేదన్నారు. దళితుల జనాభా 20 నుంచి 25 శాతానికి పెరుగుతున్నప్పటికీ బడ్జెట్ మాత్రం 16% దగ్గరే ఆగిందన్నారు.జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయింపులు లేవ న్నారు గ్రామీణ ప్రాంతాలలో వలసలు పెరిగి పట్టణాలకు వలసలువస్తున్న అత్యధికులలో దళితులు ఉన్నారని చెప్పారు. పట్టణాలలో వారికి సరైన నివాసం లేదన్నారు. ఆర్థికంగా అత్యంత బలహీనంగా సామాజికంగా అణిచివేతకు గురవుతున్న దాడులపై బిజెపి 12 ఏళ్ల పాలనలో దళితులపై మరిన్ని దాడులు పెరిగాయన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ విబిజీ రాంజీ బిల్లు తీసుకురావడం ద్వారా దళితుల నోటికాడబుక్క లాగేసిందాన్నారు. గతంలో 90% బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం భరించే దాని స్థానంలో ఇప్పుడు రాష్ట్రాల మీదికి వదిలేసి 60 శాతానికి కేంద్రం తగ్గించుకొని 40 శాతం రాష్ట్రాల పైన భారం మోపుతుందన్నారు 125 రోజుల పని దినాలు పెంచుతామన్న ప్రభుత్వం సుమారు 1.50 000 కోట్ల రూపాయల కేటాయించా లన్నారు. ఆ చట్టం ప్రారంభ దినాలలో 1,18 000 కోట్లు కేటాయించిన ప్రభుత్వం నేడు దానిని తగ్గించిందన్నారు

బడ్జెట్ కేటాయింపులలో పెంచుతున్నట్లు ప్రకటిస్తున్న ప్రభుత్వం వాటిని ఖర్చు చేయడంలో చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదన్నారు మూడు విభాగాల ద్వారా దళితులకు కేటాయింపులు చేస్తున్న ప్రభుత్వం సబ్ ప్లాన్ కింద కేంద్రమే ఒక నోడల్ ఆఫీసర్ ను అపాయింట్ చేసి 102 శాఖల ద్వారా విడివిడిగా కాకుండా ఒకేచోట ఫూల్ చేసి దళితుల ప్రత్యక్ష ప్రయోజనాల కోసం ఖర్చు అయ్యే విధంగా ప్రత్యేక కృషి కొనసాగించాలన్నారు. ప్రధానమంత్రి దళితుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉంటే ప్రతి మూడు నెలలకోసారి ఈ బడ్జెట్ పై సమీక్ష చేయాలన్నారు. అంకెల్లో పెంచడం తప్ప ఆచరణలో ఖర్చు చేయకపోవడం వల్ల దళితులకు ఒరిగేది ఏమి ఉండదు అన్నారు.ఈ లికార్యక్రమంలో అంబేద్కర్ పూలే సెవ సమితి డివిజన్ అధ్యక్షులు యస్ నర్సింలు, యువజన సంఘం డివిజన్ నాయకులు శివానంద్ తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ స్వరాజ్య సంస్థ వారి ఆధ్వర్యంలో కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

కొండాపూర్ ప్రజా జ్యోతి మండల పరిధిలోని తోగర్ పల్లి గ్రామంలోసోమవారం గ్రామ స్వరాజ్య సంస్థ వారి ఆధ్వర్యంలో మహిళాకు కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి గా ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్టు మిషన్ కేంద్రం గ్రామం లో ప్రారంభించడం చాలా సంతోషం గా ఉంది అన్నారు. గ్రామం లోని మహిళా ఇట్టి మంచి అవకాశని వినియోగించుకొవాలని తెలిపారు. ఇట్టి సంస్థ వారు కుట్టు మిషన్ శిక్షణ పూర్తి అవగానే సబ్సిడీ ద్వారా మిషన్ లు కూడా అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామ ఉప సర్పంచ్ వినయ్, పంచాయతీ సెక్రటరీ నర్సమ్మ,ప్రశాంత్ గౌడ్,సంస్థ ప్రతినిధులు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## కర్చల్ జాతరలో ఉత్సాహం



రాయికోడ్ ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి) మండల పరిధిలోగల కర్చల్ గ్రామంలో ఘనంగా జాతర కుస్తీ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ ఉత్సవమయం కుస్తీ ప్రియులను మాత్రమే కాక, గ్రామస్తులను, యువతను కూడా ఒకదానితో ఒకరు చేరువ చేస్తూ హర్షోల్లాసాన్ని పంచింది.కుస్తీ పోటీలలో విజేతలకు నగదు బహుమతులను గ్రామ సర్పంచ్ కాపు ఊర్మిళ శ్రీనివాస్ రెడ్డి, రాయికోడ్ ఎస్సై చైతన్య కిరణ్, రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి శ్రద్ధా భావంతో అందజేశారు.ఈ కార్యక్రమంలో పక్కపక్కన ఉన్న వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ పెద్దలు, యువత, యువకులు, మరియు పౌరులు సమన్వయంగా పాల్గొని కార్యక్రమానికి మరింత వైభవాన్ని తీసుకువచ్చారు.కుస్తీ పోటీలు కేవలం క్రీడా ఉత్సవమే కాక, సామాజిక ఐక్యత, సాంస్కృతిక ఆనందాన్ని కూడా పెంపొందించాయి. గ్రామస్థులందరితో కూడిన ఈ ఉత్సవం, కర్చల్ గ్రామంలో జాతర పండుగను మరింత ప్రత్యేకంగా, హృదయానికి నికరంగా మార్చింది.

# దేశ వ్యాప్త సమ్మెతో కేంద్ర ప్రభుత్వం మెడలు వంచనున్న కార్మిక వర్గం

**సీఐటీయూ క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్**

**సీఐటీయూ ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మె బుక్ లెట్, కరపత్రాల పంపిణీ**



జహీరాబాద్,ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి న్యూస్)కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియుతో పాటు ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 12 న జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెతో కార్మిక వర్గం కేంద్ర ప్రభుత్వం మెడలు వంచనున్నదని తక్షణమే లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని సిఐటియు జహీరాబాద్ క్లస్టర్ కన్వీనర్ మహిపాల్ డిమాండ్ చేశారు. ఈ రోజు పలు పరిశ్రమల వద్ద కరపత్రాలు, బుక్ లెట్ విడుదల, పంపిణీ సందర్భంగా ఎస్. మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి దారులకు అనుకూలంగా, పారిశ్రామిక వేత్తలకు లాభాలు చేకూర్చేందుకు మాత్రమే కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం అన్యాయం అని, మళ్లీ కార్మికులను బానిస వ్యవస్థ లోకి నెట్టెందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అందులో భాగంగానే లేబర్ కోడ్స్ తెచ్చిందని అన్నారు. కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాల ఫలితంగా వచ్చిన చట్టాలను ఒక్క కలం పోటుతో తీసేయడం బిజెపి ప్రభుత్వా నికి తగదని అన్నారు. తక్షణమే ఈ లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కిరణ్ కుమార్, శ్రీకాంత్, రామ్ శెట్టి, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తనిఖీ చేసిన స్థానిక సర్పంచ్ కోడి గంగారం..



**కల్హే ర్. 2. ఫిబ్రవరి ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను స్థానిక సర్పంచ్ కోడి గంగారం మరియు ఉప సర్పంచ్ పెరుమళ్ళ మహేష్ కల్సి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి రోగులకు అంది చికిత్స గురించి తెలుసుకున్నారు సాధ్యమైనంత వరకు స్థానికంగా ఉండి డాక్టర్లు స్థానిక వైద్య సిబ్బంది పారామెడికల్ సిబ్బంది అందరి సహకారాలు రోగులకు అందించడంలో ముందున్నారని సర్పంచ్ కోడి గంగారం తెలిపారు. డాక్టర్ జెహేఖ. మాట్లాడుతూ ప్రతి రోగికి సరియైన సమయంలో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని ఏదైనా అత్యవసర పరిస్థితులు ఉంటే ఉన్నంత ఆసుపత్రులకు పంపించడం జరుగుతుందని తెలిపారు స్థానిక సూపర్వైజర్ చిలిక మాణిక్యం మరియు ఇతర సిబ్బంది ఉన్నారు



## ప్రజాసేవే నా లక్ష్యంఎన్నికల్లో నన్ను గెలిపించండి ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తా అభ్యర్థి నస్రీన్ సమీయొద్దీన్

మెదక్ టౌన్, ప్రజా జ్యోతి ఫిబ్రవరి 2: ప్రజాసేవే లక్ష్యంగా ప్రజల మధ్యనే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని 11వ వార్డు అభ్యర్థి నస్రీన్ బేగం సమియోద్దీన్ అన్నారు. సోమవారం మెదక్ పట్టణం లోని 11 వార్డు లో ప్రధాన విధుల గుండా ర్యాలీ తో పాటు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని స్థానిక ఎమ్మెల్యే సహకారం తో పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు దీవించి గెలిపించాలని ఆమె కోరారు.వారి వెంట నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు ఉన్నారు.

## సమత స్కూల్‌లో పూర్వ విద్యార్థుల ఘనతకు సన్మానం ప్రధానోపాధ్యాయులు దావల్ రెడ్డి.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మన్సన్ పల్లి గ్రామ సమత ప్రవేట్ స్కూల్‌లో [illegible] గర్వకారణమైన ఘట్టం చోటు చేసుకుంది. పాఠశాల పూర్వ విద్యార్థులు యూ. సింధుజ బాసర ఐఐఐటీ లో ఎంపిక కావడం, అలాగే యూ. సింధూర ఇండియన్ నావికాదళంలో చేరడం ద్వారా విశేష ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా వారి తండ్రి యూ. రవి రాజ్ ప్రస్తుతం 6వ తరగతిలో చదువుతున్న వరుణ్ తేజ తండ్రిగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులపై ఉన్న గౌరవాభిమానంతో శాలువాతో ఘనంగా సన్మానించి, విద్యార్థులకు ఆటవస్తువులను బహుకరించారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు కూడా పేరెంట్ యూ. రవి రాజ్ ను సన్మానించి, వారి సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రేరణగా నిలిచి, సమత స్కూల్ విద్యా ప్రమాణాలకు మరింత ప్రతిష్ఠను తీసుకొచ్చింది.

# చదవండి... విజేతలుగా నిలవండి

**విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేయూత,,**

**శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో మండల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం**




**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 2:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థినీ, విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ తమవంతు చేయూత అందించనున్నట్లు సుచిత్ర (తూప్రాన్) బ్రాంచ్ మేనేజర్ రవి తెలిపారు.విద్యాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఆదేశాల మేరకు శివ్వంపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శివ్వంపేటతో పాటు చిన్న గొట్టుముక్కల,గోమారం దొంతి,పెద్ద గొట్టుముక్కల,కొంతంపల్లి,పాంబండ ప్రాంతాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సోమవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ ఉద్యోగులు రాజీపేట శ్రీకాంత్,బిసుకుంద నర్సింలు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ రవి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు తమ సంస్థ ద్వారా మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.5 లక్షలు,రెండో స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.3 లక్షలు నగదు బహుమతులు అందజేస్తామని చెప్పారు.అలాగే ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు, రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల టాపర్లకు ఒక్కొక్కరికి రూ.1లక్ష,ప్రతి మండలంలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.10,000 నగదు బహుమతి అందజేయనున్నట్లు వివరించారు.

“చదవండి -- విజేతలుగా నిలవండి” అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షలను లక్ష్యంగా పెట్టుకొని కష్టపడి చదివి తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు.అనంతరం ఎంఈఓ బుచ్చా నాయక్ మాట్లాడుతూ... ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు లక్ష్యసాధనకు ప్రేరణనిస్తాయని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఏ మాత్రం తక్కువ కాదని,కష్టపడి చదివితే రాష్ట్ర, జిల్లా స్థాయిల్లోనే కాక జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ చాటగలరని పేర్కొన్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు ముందుకు వచ్చి విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని తెలిపారు.ప్రతి విద్యార్థి చదువును మధ్యలో ఆపకుండా ఉన్నత విద్యను కొనసాగించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చా నాయక్,శివ్వంపేట ప్రధానోపాధ్యాయులు బాలచంద్రందొంతి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఉద్యోగులు రాజీపేట శ్రీకాంత్,బిసుకుంద నర్సింలుతో పాటు వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శివ్వంపేటలో పనుల ప్రారంభం



శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 2:మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శివ్వంపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్,ఉప సర్పంచ్ ఈసుగారి మల్లేష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ఆవిర్భవించిన రోజునే శివ్వంపేట గ్రామంలో పనులను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.ఈ పథకాన్ని 2006 ఫిబ్రవరి 2న,పదవ ప్రణాళిక కాలంలో అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అనంతపురం జిల్లా బండ్లపల్లి గ్రామంలో ప్రారంభించారని గుర్తు చేశారు.ఈ పథకం ద్వారా ప్రతి ఆర్థిక సంవత్సరంలో నైపుణ్యంలేని నిరుపేద, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు వంద రోజుల పని కల్పించబడుతుందని తెలిపారు.గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ వెంకటేశ్వర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## చీకుర్తిలో మల్లన్న గుడికి కంచె ఏర్పాటు

### ఎంపీడీవో ఆదేశాలు

జహీరాబాద్ ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ కేంద్రమైన న్యాల్కాల్ మండలం చీకుర్తి గ్రామంలోని సర్వే నంబర్ 137లోని మల్లన్న గుడి నిర్మాణంపై కొంతమంది గ్రామస్తులు ప్రజా వాణిలో ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో, ఎంపీ ఓ సోమవారం గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు. గ్రామ సభల్లో ప్రజల తీర్మానం ప్రకారం గుడి నిర్మాణాన్ని కొనసాగించమని సర్పంచ్‌కు సూచించి, పంచాయతీ సెక్రటరీ మల్లికార్జున్‌కి కంచె ఏర్పాటు ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వ భూమిని ఎవరైనా కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీవో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సౌజన్య, గ్రామ సర్పంచ్ రామేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.